# ఒకానొక సమయమున

## రూత గంథము యొక్క పరిచయము - పార్ట్-1

### రూతు - పరిచయము

**పరిచయము:**

క్రైస్తవ మాసపత్రిక ఒకదానికి నేను డబ్బులు చెల్లించి తెప్పించుకుంటున్నాను. దానిలో అనేకమైన నిజమైన ఉదాహరణలు మరియు ప్రేమకు సంబంధించిన కల్పనా కథలు వస్తున్నాయి.

క్రింద ఇవ్వబడిన ఒక పద్యమును చూద్దాము. ఇది ఎంత మందికి సంబంధించినదో పరిశీలించుదము.

**గులాబీలు ఎర్రని రంగులో ఉండును,**
**ఉదాపుష్పము నీలము రంగులో ఉండును,**
**పుష్ప విశేషము వెల ముప్పది లేడిపిల్లలు,**
**మరి పాలముల్లంగి వంటి అడవి యొక్క.**

స్త్రీలారా, ఒక స్త్రీ ఒక పురుషున్ని కలుసుకొని అతనితో కలిసి జీవించాలని అన్ని విధాలా ప్రయత్నించింది. ఏది కూడా పనికి రాలేదు. ఆ వ్యక్తి పొందలేకపోయింది. కనుక క్లాసిఫైడ్‌లో ప్రకటన ఇచ్చింది. క్రింద తన ఫోన్ నెంబరు కూడా ఇచ్చింది. "నాకు భర్త కావలెను" అని ప్రకటన ఇచ్చింది. తరువాత రోజు చాలా మంది స్త్రీలు ఫోన్ చేసి మాకు కూడా భార్త కావాలి అన్నారు.

కనుక, చిన్నపిల్లలు ప్రేమను గురించి ఏమనుకుంటారో తెలుసుకొనుటకు వారిని ప్రశ్నించడం జరిగింది. ఇద్దరు చిన్నపిల్లలు ప్రశ్నకు స్పందించారు.

9 సంవత్సరాల రోగర్ చిన్నతత్వవేత్త వలె ప్రేమపై తన అభిప్రాయమును ఈ విధముగా చెప్పాడు. "ప్రేమలో పడడం అంటే బ్రహ్మాండమైన మంచుగడ్డలో కొండమీద నుండి దొర్లి పడటం. మరి నీవు నీ జీవితము కొరకు పరుగెత్తవలసిందే.

9 సంవత్సరాల జానెట్ ఈ విధముగా సమాధాన మిచ్చాడు. ఎవ్వరికి కూడా సరిగ్గా తెలియదు ప్రేమ ఎందుకు ఏర్పడుతుందని, కానీ నేను విన్నదేమిటంటే నీవు అనుభవించినదే ప్రేమ. నా చిన్న బిడ్డ 11 సంవత్సరాలు ఉన్నప్పుడు నేను ఆమెతో చేసిన సంభాషణ నేను ఎప్పుడు మరచిపోను. మేమిద్దరము ట్రక్కులో వెళ్ళుతున్నాము అప్పుడు నేను ఆమెను నిన్నెవరైనా ముద్దుపెట్టుకున్నారా? అని అడిగాను.

లేదు అని ఆమె చెప్పింది. అప్పుడు నేను హానీ "అది చాలా ఆశ్చర్యము అది చాలా మంచిది" అని అన్నాను. తరువాత ఆమె ఒకసారి రెండువారాల క్రితము సండేస్కూలు అయిపోయిన తరువాత ఒక అబ్బాయి ముద్దుపెట్టుటకు ప్రయత్నించాడు. అని చెప్పింది.

నా నాలుకను కరుచుకున్నాను. నా మొదటి ఆలోచన ఏమిటంటే ఆ అబ్బాయి ఎవరో తెలుసుకొవాలనుకున్నాను. సంఘ మర్యాదకు వ్యతిరేకమైనది. ఇటువంటి పనులు నీవు ఏమైనా చేసావా అని అడిగాను.

నేను అతనిని కడుపులో కొట్టాను అని సమాధాన మిచ్చింది. తరగతిలోనే కొట్టావా? అని అడిగాను. ఆమె

చెప్పింది అవును. కడుపులోనే కొట్టావా అని అడిగాను. అవును అని చెప్పింది. నేను అన్నాను అది చాలా భయంకరము. ఒకవేళ నీవు ఒక కుమార్తెకు తండ్రివైతే మంచి మంచి కథలు చెప్పూచూ వారితో సమయము గడిపేస్తావు.

నా కూతుర్లు ఇద్దరూ నా తొడపై కూర్చుని కథలు వినేవారు. సిండ్రిల్లా, స్నోవైట్ మరియు స్లీపింగ్ బ్యూటీ అనే సంతోషించ దగ్గ కథలు వినేవారు. ఒకే కథను మళ్ళీ మళ్ళీ వినేవారు.

మనమందరము ఊహించి చెప్పబడిన కథల యందు సంతోషిస్తాము. కాని మనకు తెలుసు అది నిజముగా జరగవనీ. అయినప్పటికిని ఒక కథ నిజమైనది. దానిలో ఉన్న మూల విషయాలేవనగా నిరాశలో మరియు కోపముతో నిండిన అత్త అందమైనది కాని పేదరికముతో శ్రమపడిన యవ్వనురాలిని ధనవంతుడైన రాకుమారుడు రక్షించుట.

జె.వర్నన్ మెగీ ఇలా వ్రాసాడు. ఇది ఒక నవల వలె ఉంటుంది. కాని కట్టుకథ కాదు.

నిజముగా జరిగిన అద్భుతమైన కథ. ఈ ప్రేమపూరిత మైన కథలో విషపూరితమైన పండు యొక్క చేదు ఎక్కడ కూడా లేదు. దృష్టమైన శూన్యకత్తే. సీసపు పాదరక్షలు, అవన్నీ నమ్మించుటకు మాత్రమే. ఇది వాస్తవము, కొన్ని సంఘటనల వెనుక దేవుని హస్తము పని చేస్తుంది. ఒక కన్య తొందరగా సరియైన సమయములో విడిపించబడింది. సరియైన విధంగా సరియైన వ్యక్తితో విడిపింపబడింది.

ఈ శక్తివంతమైన చిన్న పుస్తకములో 4 అధ్యాయముల కథ ఉంది. మరియు దానిని మనము 30నిమిషములలో చదువవచ్చును.

ఎవరో ఒక అనామకమైన (ఊరు పేరులేని) గ్రంథ రచయిత ఈ పుస్తకాన్ని వ్రాసాడని కొంతమంది అంటారు. మరియు మరికొంత మంది ఇది ప్రవక్తయైన సమూయేలు ద్వారా వ్రాయబడింది అని అంటున్నారు. ఏది సరియైనదో మనకు తెలియదు, కాని కొన్ని శతాబ్ధాల ముందు నాగరీకతను బట్టి సమూయేలు ఈ ప్రేమ కథను వ్రాసి యుంటాడని అంటారు. దీనిలో ఆరు క్రియా రూపకమైన మనోవికాసముతో నిండిన ప్రేమ ఈ పూరిత కల్పనా కథలో ఉంది.

వాస్తవముగా, మొదటి వచనము ఆరంభములో "న్యాయాధిపతులు ఏలిన దినముల యందు..." ఒకానొక సమయమున చాలా కాలము క్రిందట, ఇంక మనము ముందుకు వెళ్ళకముందు దేవుడు ఎందుకు ఇరవై నిమిషముల ప్రేమకథను బైబిలులో భద్రపరచాడో కొన్ని కారణాలు చెప్పనివ్వండి. ఆ కారణాలలో ప్రతి ఒక్కటి సత్యమైనదిగా రూతు గ్రంథములో పొందుపరచబడింది.

## రూతు గ్రంథమును- దేవుడు ఎందుకు భద్ర పరిచాడు?

1) మొదటి కారణము దేవునిచే రూతు గ్రంథము ఇవ్వబడింది. కనికరమును గూర్చి ప్రకటించుటకు ఆయన వాక్య రూపకము గా నిదర్శనము చూపెట్టాడు. రూతు గ్రంథమును చదువుచున్న కొలది ఈ సత్యము యొక్క సమృద్ధిని అనుభవిస్తారు.

హెబ్రీ నాగరీకతలో, అయిదు మంది పేర్లపట్టికలలో రూతును కూడా అంతిమంగా ఒక పండుగలో చదువుతారు. పూరీము పండుగలో ఎస్తేరును చదువుతారు. గుడారాల పండుగలో ప్రసంగిని మరియు వారాల పండుగలో రూతును చదువుతారు. దానిని పెంతకొస్తు అని కూడా అంటారు.

ఒక బంధువు తన పెండ్లి కుమార్తెను గెల్చుకొని యున్నాడు. ఇది ఏక సమయములో జరిగిన ప్రేమకథ పెంతె కోస్తు పండుగలో చదువుబడింది. కొన్ని శతాబ్ధాల తరువాత పెంతెకోస్తు దినము విమోచకుడైన బంధువు తన పెండ్లి కుమార్తెను విమోచించుటకు ఆరంభిస్తున్నాడు. క్రీస్తు యొక్క పెళ్ళికుమార్తె సంఘము. అప్పుడు మరియు ఇప్పుడు ఇది కనికరముతో కూడిన పని.

ఈ కథలో ఒక యూదురాలైన చిన్నది ఉన్నది. ఆమె మోయాబు వంశస్థురాలు, ఆమె చట్టము ప్రకారము మందిరములో ఆరాధించుటకు నిషేధించబడియున్నది.

"అమ్మోనీయుడేగాని మోయాబీయుడేగాని యెహోవా సమాజములో చేరకూడదు. వారిలో పదియవ తరము వారైనను ఎన్నడునూ యెహోవా సమాజములో చేరకూడదు. (ద్వితీయోపదేశకాండము 23:3).

అయినప్పటకీ, తనను విడిపించమని ఆ బాలిక బోయజు చేతికి తననుతాను అప్పగించుకుంది. ఇది మన రక్షణకు సాదృశ్యముగా ఉన్నది. ఆయన ఆమెను విడిపించాడు. చట్టము ప్రకారము ఆమె రక్షింపబడిలేదు గాని ఆయన కనికరము ద్వారా ఆమె రక్షింపబడింది.

చట్టము చెప్పుచున్నది నీవు విడిపింపబడలేవు, కనికరము చెప్పుతున్నది నీవు విడిపింపబడగలవు.

వెలివేయమని చట్టము చెప్పుతున్నది. కాని ఆహ్వానించ మని కనికరము చెప్పుచున్నది.

ఈప్రేమ కథను భద్రపరచుటకు ఇంకో కారణము కూడా ఉన్నది. కనికరపు వార్తను మాత్రమే సాదృశ్యపరచడము లేదు కాని ఇంకా చాలా ఉంది.

2) **<u>రూతు గ్రంథమును భద్రపరచుటకు రెండవ కారణము సంఘము పట్ల గల దేవుని ప్రేమను అది ఉదాహరిస్తున్నది. రూతు గ్రంథములో బంధువుడైన విమోచకుని గూర్చి స్పష్టముగా వ్రాయబడింది.</u>**

రూతు గ్రంథములో బంధువుడైన వియోచకుని గూర్చి స్పష్టముగా వ్రాయబడింది. విధవరాలును దగ్గరి బంధువు వివాహము చేసుకొని తనకు కావాల్సినవన్నీ సమాకూర్చాలని మోషే ధర్మశాస్త్రములో వ్రాయబడి ఉంది. ఇతరులు ఎవ్వరూ కూడ విధవరాలును వివాహము చేసుకొనకూడదు. కుటుంబపు బంధువే వివాహము చేసుకోవాలి. దగ్గరి బంధువువైన కుటుంభ సభ్యుడు మొదటిగా నిరాకరించాడు దీనిని ముందుగా ధ్యానించ బోతున్నాము.

బోయజు నయోమి భర్తకు బంధువు, ఆయన చట్టప్రకారము రూతును విడిపించవచ్చును. ఒకవేళ ఆమె ఒప్పుకుంటే దాని ఫలితముగా ఆయన యేసుక్రీస్తుకు సాదృశ్యముగా అవుతాడు.

దీనిలో మనము దేవుడు కుమారునిగా అవతరించడం చూస్తున్నాము. ఆయన మానవునిగా జన్మించాడు, దాని ద్వారా మానవునికి బంధువుగా మారాడు. ఇప్పుడు ఆయన పెండ్లి కుమార్తెను విడిపించవచ్చును. గలతీయులకు పౌలు ఈ విధముగా వ్రాస్తున్నాడు,

**"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను.** (గలతీ 4:4,5)

అంతేకాకుండా, రూతు యొక్క ఆస్థి అంతయు దివాలా తీయడానికి కారణము బోయజు కాదు. మానవుడు పాపములో దివాలా తీయడానికి కారణం యేసుక్రీస్తు కాదు.

**మనము పాపముల విషయమై చనిపోయి నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి.** (1పేతురు 2:24)

నిజమును గూర్చి ఒక్కసారి ఆలోచించండి, రూతు చాలా అర్హురాలైన పెళ్ళికూతురు, పాపముతో మలినము కాని మరియు మోషే ధర్మశాస్త్ర ప్రకారము నిషేధింపబడని యువతిని పెండ్లి చేసుకొనవచ్చును. అదేరీతిగా క్రీస్తు మనలను విమోచించుటకు ఎన్నుకున్నాడు.

**"అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచు చున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.** (రోమా 5:8)

ఎలీమెలెకు యొక్క ఆస్థిని అంతయు కొనే ధనవంతుడుగా బోయజు ఉన్నాడు.

**"దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు**

**ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.** (ఎఫెసీ. 1:7)

చట్ట ప్రకారము బోయిజ డబ్బులు ఇచ్చినాడు. క్రీస్తు ప్రభువు తన స్వరక్తమిచ్చాడు.

అయినప్పటికిని, వ్యవహారమంతా చల్లగా లేదు, మనో వికాసముగా లేదు.

మీరు ఇంతముందే ఈ ప్రేమకథను చదివియున్నట్ల యితే, మీకు తెలుసు ఇంకా ఏం జరుగుతుందో తెలుసు కోవాలనే ఆశ ఎక్కువ అవుతూఉంటుంది.

ఆ భూమిని కొనవద్దు సరే అని చెప్పవద్దు. బోయజు ఆమెను ప్రేమిస్తున్నాడు. ఆయన ఎగిరి గుంతువేసి యుండ వచ్చును. రూతును విమోచించుటకు బదులుగా ఆ భూమిని నీ ఉంచుకొనవచ్చును. ఇది నిరంకుశముగా పులకరింపును పుట్టిస్తుంది. ఈ నాటికలో ఒక సంఘటన నుండి ఇంకొక సంఘమునకు వచ్చియున్నారో మీకు తెలుసు. బోయజు ప్రస్తావించిన తరువాత రూతు అంగీకరించినందుకు ఆయన సంతోషిస్తున్నాడు.

ఇది మీ జీవితములో అనుభవించే అమోఘమైన క్షణము.

ఆమేన్, మీరు త్వరగా నేర్చుకుంటున్నారు. అటువలె మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నానెను. (లూకా 15:10)

విమోచింపబడిన పాపులను జాగరూకపరచుట, మరియు పెళ్ళి కుమార్తె విందుకొరకు పాపులను పిలుచుట క్రీస్తుకు మనోవికాస వ్యవహారము.

యోనాతాన్ ఎడ్వర్డ్స్ వ్రాసిన “హిస్టరీ ఆఫ్ రిడెంపషన్” (విమోచన చరిత్ర) మరియు స్టూవర్డ్ రాబిన్సన్ వ్రాసిన డిస్కోర్స్స్ ఆఫ్ రిడెంపషన్ (విమోచన సంభాషణలు) మొత్తము కూడా రూతు గ్రంథములో నుండి వాక్యభాగము నుండి తీసికొనబడలేము. పాత నిబంధన ద్వారా విముక్తి యొక్క చూచినట్లయితే వారికి పద్ధతి వచ్చింది, కాని కనికరమును కోల్పోయారు.

జె.వర్నన్ మెగీ ఇలా వ్రాసాడు. విముక్తి అనేది బంధువుని యొక్క ప్రేమకథ. ఆయన దాని వెలను లెక్క కట్టలేదు మరియు లాభనష్టము చూచుకోలేదు. కాని సంతోషము కొరకు ప్రజలకు కనబడునట్లు ఆయన ప్రేమించిన వ్యక్తి కొరకు చెల్లించిన మూల్యము.

మెగీ ఇంకా ఇలా వ్యక్తపరిచాడు. రూతుగ్రంథం విముక్తిని బయలుపరుస్తుంది. అది వ్యాపార వ్యవహారము కాదు కాని ప్రేమకథ.

**3) మూడవ కారణము. పరిశుద్ధ గ్రంథములో రూతు గ్రంథము యేసుక్రీస్తు యొక్క వంశం పరంపరను కాపాడుట**

రూతు గ్రంథము మనకు దావీదు మరియు యూదా మధ్యలో ఉన్న సమాచారమును విశదపరస్తుంది. వాస్తవముగా దావీదు మరియు యేసుక్రీస్తు వంశావళి వారి మధ్య ఉన్న సంబంధమును విశదపరుస్తుంది. రూతు పుస్తకం చివరలో వంశావళి పట్టికను మీరు చూడవచ్చు.

రూతు వంశావళి పట్టికను తీసుకొని మత్తయి మరియు లూకా వారి వంశావళులతో పాటు యేసుక్రీస్తు వంశావళి వరకు ఉపయోగించారు. రూతు క్రీస్తు యొక్క వంశావళుల పట్టికలో ఉండుట ఆశ్చర్యకరమైన విషయం.

మత్తయి మరియు లూకా గ్రంథాలలో చాలా సమాచారము ఉన్నది. అదేమిటంటే యేసుక్రీస్తు ప్రభువు ఉన్నత మైన దావీదు వంశపు వాడని తెలుపుచున్నది. ఈ అంశము పైన ఇంకొక వ్యాఖ్యానము చేయనివ్వండి.

బోయాజు తల్లి రహబు అను వేశ్య, యూదున్ని పెళ్ళిచేసుకోలేదు కాని యూదా వంశపువాడిని పెళ్ళిచేసు కున్నది. దీనిని మనము వంశావళి పట్టికలో కనుగొనవచ్చు.

అదేవిధంగా యేసుక్రీస్తు సంఘము అనే వధువును

పెళ్ళిచేసుకున్నాడు. పరిపాలించే నాయకులలో నుండి రావడమే కాదు. ఆయనే అంతిమంగా పరిపాలించబోయో ఉన్నతమైన రాజు.

దేవుని యొక్క కనికరమును మనకు రూతు గ్రంథము ఉదహరిస్తున్నది. సంఘము కొరకు క్రీస్తు ప్రేమను వెల్లడిపరుస్తున్నది. యేసుక్రీస్తు దావీదు వంశములో నుండి వచ్చాడని తెలియపరుస్తున్నది.

**4) <u>నాల్గవ కారణము రూతు గ్రంథము దైవభక్తి గలవారు, దైవభక్తి లేని వారి మధ్య కూడా జీవించవచ్చు అనుటకు రుజువు.</u>**

ఈ కల్పనాకథ "మరియు" లేక ఇప్పుడు అనే పదాలతో ప్రారంభమౌతుంది. ఇది న్యాయాధిపతుల గ్రంథమునకు కొనసాగింపు రూతు 1:1 విధంగా ప్రారంభించబడుతుంది. న్యాయాధిపతులు ఏలిన దినముల యందు...

అవి ఎటువంటి రోజులు? న్యాయాధిపతుల కాలం ఎలా ఉండేవి?

దీనిని మనము తెలుసుకోవాలంటే న్యాయాధిపతుల గ్రంథములోని చివరి వచనము చదివినచో

**"ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజులేదు. ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను."** (నాయాధిపతులు 21:25).

కష్టములో ఉన్న, పాపముతో నిండియున్న, సంస్కారము లేనప్పుడు బోయజు మరియు రూతుల ప్రేమ కథ మెరిసింది.

ఒక గ్రంథకర్త ఇలావ్రాసాడు "రూతు గ్రంథము న్యాయాధిపతుల కాలములో పందిముక్కున ఉన్న ముత్యములాంటిది." న్యాయాధిపతుల కాలంలో ఇవి చాలా చీకటి రోజులు, ఎవరికి తోచినట్లు వారు ప్రవర్తించారు.

రూతు గ్రంథము చదివిన తరువాత యేసుక్రీస్తును అనుసరించుటకు ఇది మంచి సమయము అని మీరు ముగింపునకు రావచ్చు. పురుషులందరు తమతమ భార్యల పట్ల కనికరము కలిగివున్నారు మరియు స్త్రీలు వివేకము కలిగి భర్తలను గౌరవించేవారు. భూస్వాములు వారి కూలి వారి బాగోగులు చూసేవారు అవసరతలో ఉన్నవారికి డబ్బు సహాయం చేసేవారు.

న్యాయాధిపతుల కాలంలో రోజులు ఎలా ఉండేవి? న్యాయాధిపతుల కాలంలో ఇశ్రాయేలీయుల చరిత్రలో జనులు విభాగింపబడడం, క్రూరత్వం, స్వమత పరిత్యాగము, అంత:కలహము మరియు జాతీయ అవమానము ఇవాన్నీ ఆ కాలంలో జరిగినాయి.

ఇప్పుడు ఆధారాలను ఆధారము చేసుకొని పాత నిబంధన గ్రంథకర్తలు బోయజు గిద్యోను సమకాలీనుడు అని నమ్ముతారు. మరియు వారు ఒకొరికి ఒకరు తెలిసినవారు.

అయినప్పటికీ, మంచి స్థితి నుండి నీచస్థితికి దిగ జారింది. గిద్యోను చరిత్ర ఆయన తుదకు చాలా మంది స్త్రీలను పెండ్లిచేసుకొని డెబ్బది మంది కొడుకులకు జన్మనిచ్చాడు. గిద్యోను చనిపోయిన తరువాత ఆయన కుమారులు రహస్యము గా నిర్భయంగా చంపబడ్డారు. (న్యాయాధిపతులు 8 మరియు 9 అధ్యాయములు)

న్యాయాధిపతియైన సమ్సోను వ్యభిచార జీవితముతో తన మనస్సును ఉపపత్నియైన దెలీలాకు అమ్ముకున్నాడు. ఆమె ఆయన రహస్యము కనుగొని ఒకరోజు రాత్రి తల వెంద్రుకలు కత్తిరించివేసి ఆయన శత్రువులైన ఫిలిష్తీయులకు అప్పగించింది. ఫిలిష్తీయులు ఆయనను బంధించి ఆయన నేత్రములను ఊడబెరికివేసారు. న్యాయాధిపతులలో ఒక న్యాయాధిపతి ఆ విధంగా గాలించబడినాడు.

తరువాత నమ్మశక్యముగాని ఘోరమైన సంఘటన ఒక లేవియునికి జరిగింది. లేవియుడొకడు యూదాలోని బేత్లెహేము లో నుండి ఒక స్త్రీని తనకు ఉపపత్నిగా తెచ్చుకొనెను. లేవియుడు ఎఫ్రాయిముకు ప్రయాణమై వెళ్ళుచుండెను. ఆ సమయమున ఆమె ఒక గుంపు చేత ఒక రాత్రంతయు చెరుపబడెను. చెరుపబడిన తరువాత ఇశ్రాయేలీయుల చేత చంపబడెను. ఈ విషయ యూదా దేశములో వ్యాపించెను.

బేత్లహేము టైమ్స్ అనే పత్రికలో ఈ వార్త మొదటి పేజిలో వచ్చియుండవచ్చును. ఇది న్యాయాధిపతులు పరిపాలించే రోజులు.

ఈరోజులోలాగా భార్యను కనుగొనడం చాలా కష్టం. కుటుంబముగా దేవుని కొరకు ఇప్పుటిలాగా జీవించడం ఆ రోజులలో చాలా కష్టం.

కాని, బోయజు మరియు రూతుల జీవితాలలో

బోయజు కుటుంబము దైవభక్తిగల కుటుంబము.

అవసరములో ఉన్నవారికి సహాయము చేసేవారు.

దైవభక్తిగల కుటుంబ యజమానురాలుగా విలువైన జీవితమును జీవించింది.

వివాహము యొక్క పరిశుద్ధతను కాపాడుకున్నారు.

వివాహము ఉన్నతమైన విలువనిచ్చి మరియు భక్తి కలిగిన న్యాయాధిపతుల కాలంలో జీవించారు. ఆ కాలంలో ఉపపత్నులు భార్యల వలె సహజముగా ఉండేవారు.

న్యాయాధిపతుల కాలం చీకటి రోజుల కాలం బోయజు మరియు రూతుల సాక్ష్యం ప్రకాశించింది.

దైవభయము లేని జనుల మధ్య దైవభయము కలిగి జీవించడం సాధ్యమే అని మనకు తెలియజేస్తున్నది.

అపరిశుద్ధము ఆవరించియుండగా శుద్ధముగా జీవించడము గూర్చి తెలియజేస్తున్నది.

నాగరీకత ద్వారా మనము చెడిపోకుండా మన నడవడి ద్వారా నాగరీకతను మార్చాలి.

దేవుని యొక్క కృపకు నిదర్శనమైయున్నది. రూతు గ్రంథము దేవుని ప్రేమకు ఉదాహరణగా ఉన్నది. ఈగ్రంథము లోని వ్యక్తులు దేవుని భయము లేని దినములలో, దేవుని భయము కలిగి జీవించారు.

**5) <u>అయిదవ కారణము రూతు గ్రంథము జీవితపు విలువను ప్రకటించుటకు దేవునిచే ఏర్పాటు చేయబడింది.</u>**

ఈ గ్రంథములో ఏకకాలంలో జరిగిన సంఘటనలను పరిశీలించినట్లయితే

కుటుంబానికి మూలపురుషుడైన ఎలీమెలెకు తన అవిశ్వాస్యతలో దేవుడు అనుగ్రహించిన యూదా బేత్లేహేమును దేవుని ప్రజలను విడిచిపెట్టి మోయాబు దేశమున కాపురముండుటకు వెళ్ళెను.

దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా వెళ్ళినప్పుడు ఎలీమెలుకు కుమారుడు మోయాబు స్త్రీని పెండ్లి చేసుకున్నాడు. ఆమె పేరు రూతు.

రూతుకు దేవుని వెంబడించాలని కోరిక కలిగి పది సంవత్సరముల తరువాత తన అత్తతో స్వస్థలమునకు తిరిగి వచ్చింది.

ఆమె ధాన్యపుగింజలను ఏరుటకు బోయజు పొలము లోనికి వెళ్ళింది. బోయజు నయోమి సమీప బంధువు.

రూతు పరిగె ఏరికొనుటకు ఒక పొలమునకు వచ్చెను. అప్పుడు బోయజు తన గుఱ్ఱమును ఎక్కి ఉదయకాలమే పొలమునకు వచ్చెను.

యూదయా దేశపు రాహబు కుమారుడు బోయజు కొన్ని సంవత్సరాల క్రితమే యూదా మతములోకి వచ్చాడు. ఆయనకు వివాహము కాలేదు. యూదా స్త్రీని పెండ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

ఆవిధంగా బోయజు రూతును వివాహము చేసుకొని యేసుక్రీస్తు వంశావళిలో భాగమైపోయారు. ఆ విధంగా యూదా వంశమును విస్తరించి దావీదు సింహాసనముపై కూర్చుండుటకు హక్కు నిచ్చినది. కాని పెళ్ళి కుమార్తె సంఘములో యూదులు మరియు అన్యవిశ్వాసులు కూడా ఉంటారు.

జరిగినందయు చూస్తే ఆశ్చర్యంగా లేదా! దేవుడే

జీవితము యొక్క సమ్మేళనపు సూత్రధారిగా ఉండి నాటకములోని ప్రాత్రల లక్ష్యమును ఆయన నేరవెరుస్తాడని ఉదాహరణగా ప్రకటింపబడింది.

ఈ నాటికలో

దేవుడు నాకు భార్యను ఎందుకివ్వలేదు అని బోయజు ఆలోచిస్తుండవచ్చు.

దేవా నా భర్తను ఎందుకు తీసుకున్నావు అని నయోమి అడిగియుండవచ్చును.

ఎటువంటి దేవునిని వెంబడించుటకు నిశ్చయించుకున్నాను? ఆయన ప్రజలు ఎటువంటివారో? అని రూతు ఆశ్చర్యపడియుండవచ్చు.

కరువులో దేవున్ని అనుసరించుటకు బదులు నా అపనమ్మకమును బట్టి కరువు అన్నిటిని నాశనము చేసింది. అన్నిటిని కోల్పోయాను అని ఎలీమెలెకు ఆలోచించాడు.

వారికి సరియైన ఆలోచన లేదు సరే మనకుందా?

**ముగింపు**

కనుక కథ ప్రారంభించుచుండగా తెరపైకి లేస్తుండగా, దేవుడే నీ జీవితపు కథను మరియు నా జీవితపు కథను ఆయన నామఘనత కొరకు వ్రాస్తాడాని గుర్తుంచుకోండి.

దేవుని చిత్తమును అనుసరించి ప్రతిది అప్పగించుకొనినట్లయితే ఆయనే కథను నిర్మిస్తాడు. అంతములో ఆయన నామమునకు మహిమ కలుగుతుంది. మరియు మన జీవితాలకు సంతృప్తి నిస్తుంది. మన జీవితాలు తోలు కాగితము లాంటివి. దానిపై సార్వభౌముడైన దేవుడు ఆయన ఉద్దేశ్యములు మరియు ప్రణాళికలు వ్రాస్తాడు. ఆయన వ్రాసిన కథ మన జీవితమునకు సరిపోతుంది. అంతములో అపజయముండదు. ప్రాణహానికరమైన భయముండదు. మనము ఆయన కథయై యున్నాము.

కొన్ని సంవత్సరాల క్రితము నేను విద్యార్థిని కొరకు చదివాను. 'మిషన్ కాన్ఫరెన్స్' అంతములో ఆమె చేతిలో ఒక తెల్లని కాగితము పట్టుకొని నిలువబడి తెల్లని కాగితము దేవునికి చిత్తమునకు సమర్పించుకొనిన నా జీవితమును సూచిస్తున్నది. ఈ తెల్లని కాగితమును ఆయనకు ఇష్టము వచ్చినట్లు వ్రాయుటకు అప్పగించుకొనియున్నాను. ఆకాగితపు అంచున నేను సంతకము చేసియున్నాను. ఆ పేపరులో ఆయన ఏమి వ్రాస్తాడో నాకు తెలియదు కాని ముందే సంతకము చేసేసాను. నా జీవితము ఆయనది. మనము కూడా ఆ విద్యార్థిని వలె మనలను మనము ఆయనకు సమర్పించుకుందామా! కనుక ఒకనొక సమయమున అని ప్రారంభిస్తున్నాడు మన పరమ తండ్రి దాని అంతము అనేది ఉన్నదని మనకు తెలుసు.

"ఆయన లేక ఆమె నిత్యము పరలోకములో జీవిస్తారు. అదేవిధముగా ఆయన జీవితములో అంతము అనేది ఉండదు. దానికి అంతమే లేదు.

రూతు మరియు బోయజు నాటకమునకు ఇది ఉపోద్ఘాతము. రెండవ పార్ట్‌లో తెరపైకిలేస్తుంది.